బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నెటిజన్ల బాసట!

ఆంధ్రనేతల ప్రోద్బలం.. తెలంగాణపై కుట్రలు

సోషల్ మీడియా వేదికల్లో పోస్టులు వైరల్

తెలంగాణ కోసం ముందుండేది బీఆర్ఎస్సే

అభిప్రాయలు పంచుకున్న నెటిజన్లు

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 13 (నమస్తే తెలంగాణ): ఏనాడైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామరక్ష అని నెటిజన్లు సోషల్ మీడియా వేదికల్లో పెద్ద ఎత్తున అభిప్రాయాలు వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై జరిగిన దాడిని నెటిజన్లు తీవ్రంగా ఖండించారు. ఆంధ్ర నేతల ప్రోద్బలంతో తెలంగాణపై కుట్రలు చేస్తున్నారని, తెలంగాణ సమాజం మేల్కొని ఖండించాలని పలువురు చర్చించుకుంటున్నారు. తెలంగాణ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం ఆలోచించే గులాబీ పార్టీకి అండగా నిలవాలని నవీన్ అనే నెటిజన్ మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కలలను సాకారం చేసిన కేసీఆర్‌తోనే తెలంగాణకు రక్షణ అని మానస అనే నెటిజన్ అభిప్రాయం వ్యక్తంచేశారు. కౌశిక్‌రెడ్డిపై జరిగిన దాడి వీడియోలు, గాంధీ అనుచరుల రౌడీయిజం తదితర వీడియోలన్నీ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఖండించారు. శాంతిభద్రతల విషయంలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉండేదని.. అలాంటి తెలంగాణను ఆంధ్రనేతల కుట్రతోనే అణగదొక్కాలని చూస్తున్నారని ప్రకాశ్ తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు. ఈ దాడి వెనుక పెద్ద తలకాయలు ఉన్నాయని.. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఉంటే తమ పప్పులు ఉడకవని గ్రహించి ఆ పార్టీకి చెందిన నేతలపై దాడులు చేస్తున్నారని సతీశ్ అనే నెటిజన్ సందేహం లేవనెత్తారు. అరికెపుడి గాంధీ రాజీనామా చేసి సవాల్ విసరాలి.. పోలీసుల సహకారంతో కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేయడం సిగ్గుచేటని సుశీలారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేసింది.

హరీశ్‌రావు వీడియో వైరల్

'మీరు విసిరే రాళ్లు.. రేపటి మా ప్రభుత్వానికి పునాది రాళ్లు'' అని హరీశ్‌రావు అన్న వీడియోను నెటిజన్లు సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ చేశారు. శుక్రవారం బీఆర్ఎస్ నేతల హౌస్ అరెస్ట్‌పైనా పెద్ద ఎత్తున చర్చ జరిగింది. రేవంత్ సర్కార్ తన పతనాన్ని కొని తెచ్చుకుంటున్నారని నెటిజన్లు ఎద్దేవా చేశారు. మొత్తంగా సోషల్ మీడియా అంతా బీఆర్ఎస్ వెంట నిలవడం విశేషం.

ఇమేజ్ ఇప్పుడు గుర్తొచ్చిందా రేవంత్?

- హైదరాబాద్ శాంతిభద్రతల విఘాతానికి కారణమే నువ్వు
- అరికెపూడి గాంధీకి బందోబస్తు ఇచ్చి దాడులు చేయించిందెవరు?
- ఒకవేళ ఆయన్ను ఆపి ఉంటే హైదరాబాద్ నగర ఇమేజ్ దెబ్బతినేదా?
- ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడులను నువ్వు,డీజీపీ ఎందుకు ఆపలేదు?
- మీరు విసిరే ప్రతి రాయి రేపటి రోజు బీఆర్ఎస్ అధికారానికి పునాది రాయి
- పీఏసీ చైర్మన్ పదవికి ఎన్నిక జరిగిందా?: ఎమ్మెల్యే హరీశ్‌రావు

మీడియాతో మాట్లాడుతున్న హరీశ్‌రావు. చిత్రంలో దేశపతి శ్రీనివాస్, కల్వకుంట్ల సంజయ్, సుదర్శన్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, దేవీప్రసాద్

హైదరాబాద్, సెప్టెంబర్ 13 (నమస్తే తెలంగాణ): పోలీసులను అడ్డంపెట్టుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై దాడి చేసినపుడు లాఅండ్‌ఆర్డర్ గుర్తురాలేదా? హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ గుర్తుకు రాలేదా? అని సీఎం రేవంత్‌ను మాజీమంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బతినడానికి కారణమే రేవంత్ అని దుయ్యబట్టారు. కౌశిక్‌రెడ్డిపై దాడులను రేవంత్, డీజీపీ ఎందుకు ఆపలేదని నిలదీశారు. శుక్రవారం కోకాపేటలోని నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమ పార్టీ ఎమ్మెల్యేపై దాడి జరుగుతుంటే సీఎం, డీజీపీ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అది గాంధీ చేసిన దాడి కాదని, రేవంత్‌రెడ్డి చేసిన దాడి అని విమర్శించారు. కూకట్‌పల్లి నుంచి 8 పోలీస్‌స్టేషన్లు దాటించి పోలీస్ బందోబస్తు ఇచ్చి మరీ కౌశిక్‌రెడ్డి ఇంటికి వరకు తీసుకొచ్చారని మండిపడ్డారు. ఇంటి లోపలికి పంపించి దాడి చేయించారని తెలిపారు. తనతో సహా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులందరని హౌజ్ అరెస్ట్ చేశారని, మరి గాంధీని ఎందుకు హౌజ్ అరెస్టు చేయలేదని నిలదీశారు. ఫిర్యాదు చేయడానికి వెళ్తే అరెస్టులు చేస్తరా? తమను అరెస్టుచేసి, హత్యాయత్నం చేసిన అరికపూడి గాంధీ, ఆయన అనుచరులను ఎస్కార్ట్ బందోబస్తు మధ్య ఇంటికి పంపుతారా? అని ప్రశ్నించారు. వారికి బిర్యానీలు, సమోసాలు, చాయ్‌లతో రాచమర్యాదలు చేశారని, తమకు నీళ్లు కూడా ఇవ్వకుండా గంటల పాటు తిప్పారని ఫైర్ అయ్యారు. కౌశిక్‌రెడ్డిపై జరిగిన దాడికి కర్త, కర్మ, క్రియ అంతా రేవంత్‌రెడ్డేనని, ఆయన డైరెక్షన్‌లోనే దాడి జరిగిందని ఆరోపించారు. రాష్ట్ర ఖ్యాతిని పాడుచేయొద్దని, పోలీసుల గౌరవాన్ని తగ్గించొద్దనే సంయమనం పాటించామన్నారు. దానం, గాంధీ.. కేసీఆర్ నాయకత్వంలో ఎలా ఉన్నారు? రేవంత్ నాయకత్వంలో ఇప్పుడు ఎలా ఉన్నారు? అంటూ ఎద్దేవా చేశారు.

హౌస్ అరెస్టులే ప్రజాపాలనా?

ప్రధాన ప్రతిపక్ష నేతలను హౌస్ అరెస్టులు చేయడమే ప్రజాపాలనా? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? అని శుక్రవారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'హైదరాబాద్‌లో నన్ను హౌస్ అరెస్టు చేశారు. నా ఇంటి చుట్టూ పోలీసులను మోహరించారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ మా పార్టీ నాయకులు, కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. ఇదేనా ప్రజాపాలన, ఇదేనా ఇందిరమ్మ రాజ్యం. సిగ్గు సిగ్గు.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నావు రేవంత్‌రెడ్డి.. దాడులు చేసిన వారిని వదిలి, బాధిత పక్ష నేతలను అరెస్టులు చేయడం, భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గం' అని హరీశ్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

యధా రాజా తథా ప్రజా

రాష్ట్రంలో యధా రాజా తథా ప్రజా అన్న పరిస్థితి ఉన్నదని హరీశ్‌రావు అన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. బీఆర్ఎస్ నాయకులను కొట్టాలని మాట్లాడుతున్నారని తెలిపారు. సీఎం తనను తాను రివ్యూ చేసుకోవాలని, మంత్రులను రివ్యూ చేసుకోవాలని చురక అంటించారు. రేవంత్‌రెడ్డి పాలన ఎమర్జెన్సీని తలపించేలా ఉన్నదని ఆందోళన వ్యక్తంచేశారు. 'విత్తొకటి నాటితే మొక్కొక్కటి మొలుస్తుందా? పైన సక్కగ ఉండాల్సిన నీకే వక్రబుద్ధి ఉంటే కిందిస్థాయిలో సక్కగా ఉంటారా? నీ అసభ్య, సంస్కారహీనమైన భాష మార్చుకోకుండా యూట్యూబ్ చానళ్లకు నీతులు చెప్తున్నవా?' అని సీఎంపై మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన బీఆర్ఎస్ నేతలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రేవంత్‌ది యూటర్న్ రాజకీయం

ఎన్నికే లేకున్నా పీఎస్‌సీ చైర్మన్‌ను నియమించి.. ఎన్నిక జరిగిందని రేవంత్ చెప్పటం దుర్మార్గమని హరీశ్‌రావు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఎలక్షన్ కాదు, సెలక్షన్ ద్వారా నియామకం జరిగిందని, రాజ్యాంగం ప్రకారం ఎన్నిక పెట్టాలి కానీ, జరగలేదని వెల్లడించారు. అన్నింటిపైనా రేవంత్‌ది యూటర్న్ రాజకీయమేనని, చెప్పేదొకటి చేసేదొకటి, సీఎం డ్రామాలతోనే రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతింటున్నదని ధ్వజమెత్తారు. రేవంత్ ఒక సమస్య నుంచి తప్పించుకోవడానికి మరో సమస్యను సృష్టించే ప్రయత్నం చేస్తూ.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. ఆదర్శంగా ఉండాల్సిన డీజీపీ.. రాజకీయ కుట్రలో భాగమై ప్రతిపక్షాల గొంతును నొక్కాలని చూడటం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. గుడ్డిగా రేవంత్‌రెడ్డిని ఫాలో కావొద్దని, విచక్షణతో పని చేయాలని డీజీపీని, పోలీసులను కోరుతున్నానని అన్నారు.

> గ్యారెంటీల గురించి అడిగితే డ్రామా..
> రుణమాఫీ, ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే డ్రామా..
> వరద బాధితులకు సాయంపై అడిగితే డ్రామా..
> రైతుబంధు అడిగితే కాళేశ్వరం లీక్ అంటూ డ్రామా..
> సీఎం రేవంత్‌రెడ్డివి అన్నీ డైవర్షన్ పాలిటిక్సే!
>
> - హరీశ్‌రావు

రాజకీయం కాదు.. రాష్ట్రమే ముఖ్యం

తమకు పోరాటాలు, ఉద్యమాలు, కొట్లాటలు, అరెస్టులు కొత్త కాదని, జైలుకు పోయినవాళ్లం, లాఠీ దెబ్బతిన్నవాళ్లం, పదవులు త్యాగం చేసి తెలంగాణ సాధించిన వాళ్లమని, రాష్ట్రం గురించి బాధ్యతగా ఆలోచిస్తున్నామని హరీశ్‌రావు స్పష్టంచేశారు. 'దాడికి ప్రతిదాడి చేయలేక కాదు. రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచిస్తున్నాం కాబట్టే ప్రతిదాడుల గురించి ఆలోచించటం లేదు. ఖమ్మం, హైదరాబాద్‌లో మీరు మమ్మల్ని రాళ్లతో కొట్టవచ్చు, ఎన్ని రాళ్లు విసురుతావో విసురు, మీరు విసిరే రాళ్లే బీఆర్ఎస్ అధికారంలోకి రావడానికి పునాది రాళ్లు అవుతాయి' అని అన్నారు. ఎన్ని గృహ నిర్బంధాలు చేసినా తమ సంకల్పాన్ని నీరుగార్చలేరని తేల్చిచెప్పారు. చినజీయర్‌స్వామిని, ఆనంద్‌సాయి ఆంధ్రోళ్లు అన్నవ్. కానీ, కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకున్నారు' అని హరీశ్ వివరించారు. సమావేశంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, దేవీప్రసాద్ పాల్గొన్నారు.

శాంతిభద్రతల విషయంలో రాజీ వద్దు: డీజీపీ

హైదరాబాద్, సెప్టెంబర్ 13 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని ట్రై కమిషనరేట్ల పరిధిలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండొద్దని డీజీపీ జితేందర్ ఉద్ఘాటించారు. ఇటీవలి పరిణామాలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లతో డీజీపీ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా ప్రయత్నిస్తే చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని ఎంతమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోవద్దని ఓ ప్రకటనలో డీజీపీ ప్రజలను కోరారు.

శాంతిభద్రతలపై సీఎం సమీక్ష

రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో ఇటీవల నెలకొన్న పరిస్థితులపై సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం ఉదయం సమీక్ష నిర్వహించారు. లా అండ్ ఆర్డర్ సరిగా లేకపోవడంపై సీఎం సీరియస్ అయినట్టు తెలిసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం కోల్పోయామనే అక్కసుతో కొందరు శాంతిభద్రతలకు విఘాతం కల్పించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. శాంతి భద్రతలు కాపాడే విషయంలో సీరియస్‌గా వ్యవహరించాలని డీజీపీని సీఎం ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. తెలంగాణ ఇమేజ్ దెబ్బతీసేలా ఎవరు ప్రవర్తించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

నాయకుడి పేరు	జిల్లా (నిర్బంధ ప్రాంతం)
ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్	కోకాపేట(హరీశ్‌రావు ఇంటి వద్ద)
ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి	గచ్చిబౌలి (స్వగృహంలో)
మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి	కొంపల్లి (స్వగృహంలో)
ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి	గజ్వేల్ పీఎస్
మాజీ మంత్రి జోగురామన్న	ఆదిలాబాద్ (హౌస్ అరెస్టు)
ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను	హౌస్ అరెస్టు
ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్	హనుమకొండ (బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో)
కుడా మాజీ చైర్మన్ మర్రియాదవరెడ్డి	హనుమకొండ (హౌస్ అరెస్టు)
జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి	ములుగు (హౌస్ అరెస్ట్)
చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్	గంగాధర మండలంలో (గృహ నిర్బంధం)
ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు బండ శ్రీనివాస్	హుజూరాబాద్ పీఎస్
బీఆర్ఎస్ నాయకులు మామిడి అంజయ్య, సందెల్లి వెంకటేశ్	చిగురుమామిడి పీఎస్
దావ సురేశ్, శీలం ప్రవీణ్, తాండ్ర సుధీర్	జగిత్యాల పీఎస్
మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్,కౌన్సిలర్లు	సత్తుపల్లి
జయాకర్, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, అప్పారావు	మధిర పీఎస్
పుల్లయ్య, శ్రీనివాసరావు, హనుమంతరావు, వెంకట్రామారావు	చింతకాని పీఎస్

ఆదిలాబాద్‌లో మాజీమంత్రి జోగురామన్నను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు. చిత్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు

> కాంగ్రెస్ గుండాలతో దాడులు
>
> **మా** అధినేత కేసీఆర్ బీఆర్ఎస్ శ్రేణులకు చలో హైదరాబాద్ పిలుపు ఇవ్వకున్నా భయపడి బీఆర్ఎస్ శ్రేణులను ప్రభుత్వం అరెస్ట్‌లు చేయిస్తున్నది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ గుండాలతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దాడులు చేయిస్తున్నది. కాంగ్రెస్ వచ్చిన 9 నెలల్లో శాంతిభద్రతలు అదుపుతప్పాయి.
>
> - జోగు రామన్న, మాజీమంత్రి

> సీఎం ప్రోత్సాహంతోనే దాడులు
>
> **కాంగ్రెస్** ప్రభుత్వ ప్రజాపాలన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై దాడుల పాలనగా మారింది. ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యేలకు రక్షణ లేనప్పుడు సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుంది. హరీశ్‌రావుకు మద్దతు తెలిపేందుకు పోతున్న తనను, బీఆర్ఎస్ నేతల అరెస్ట్ అప్రజాస్వామికం.
>
> - అనిల్ జాదవ్, బోథ్ ఎమ్మెల్యే

తెలంగాణ హౌస్ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి...

అనుచరగణం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిమీద దాడి అనంతర పరిణామాల నేపథ్యంలో ఎక్కడికక్కడ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను పోలీసులు నిర్బందించారు. శుక్రవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఇంట్లో ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు సమావేశమై అక్కడి నుంచి తాను పార్టీ ఎమ్మెల్యేనని చెప్పుకుంటున్న అరికెపూడి గాంధీ ఇంటికి వెళ్లి సమావేశం అవుదామని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి గురువారం ప్రకటించారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి ఎక్కడికక్కడ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేశారు. హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను ముందస్తు అరెస్టులు చేశారు.

ఎవరూ బయటకు రావొద్దు

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో గురువారం రాత్రి డీజీపీ నగరంలోని ట్రై పోలీస్‌కమిషనర్లతో మాట్లాడినట్టు తెలిసింది. ఎట్టి పరిస్థితులలోను బీఆర్ఎస్ శ్రేణులు ఇండ్ల నుంచి బయటకు రావద్దని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయా కమిషనర్ డీసీపీలు, ఏసీపీలు, ఎస్‌హెచ్‌వోలకు ఆ ఆదేశాలు పంపించారు. దీంతో గురువారం అర్ధరాత్రి నుంచే పోలీసులు బీఆర్ఎస్ నాయకులు గృహ నిర్బంధాలు మొదలు పెట్టారు. శుక్రవారం వినాయక బందోబస్తులు, నిమజ్జన ఏర్పాట్లను పక్కన పెట్టి మరీ బీఆర్ఎస్ నాయకులు ఇండ్ల నుంచి బయటకు రాకుండా చూడడమే విధిగా పోలీసులు పని చేశారు.

దవాఖానకూ వెళ్లనీయం

గురువారం మాజీ మంత్రి హరీశ్‌రావును పోలీసులు అరెస్టు చేస్తుండగా పెనుగులాటలో ఆయన ఎడమ భుజం ఒత్తిడికి గురైంది. విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు ఆయనను పరామర్శించేందుకు కోకాపేటలోని హరీశ్ ఇంటికి వెళ్లారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ హరీశ్‌ఇంటికి వెళ్లగా పోలీసులు లోనికి అనుమతించలేదు. దీంతో వారు అక్కడిక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం వారిని పోలీసులు అరెస్టు చేశారు. కొద్దిసేపటికి హరీశ్‌రావు తాను దవాఖానకు వెళ్లాలని ఎంత చెప్పినా పోలీసులు పట్టించుకోలేదు. 'మిమ్మల్ని హౌజ్ అరెస్టు చేశాం.. ఎక్కడికి వెళ్లనీయం' అని చెప్పారు. అవసరం అయితే 'మీరూ రండి.. హాస్పిటల్‌కు పోయి వస్తాం' అని హరీశ్ నచ్చజెప్పినా పోలీసులు ససేమిరా అన్నారు. అలాగే మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌నూ మారేడ్‌పల్లి పోలీసులు ఇదే రీతిలో నిర్బంధం చేశారు. తన హెల్త్ బాగోలేదని, డాక్టర్ అపాయింట్‌మెంట్ ఉన్నదని చెప్పినా పోలీసులు వినలేదు. కారు ఎక్కకుండా అడ్డుకున్నారు. దీంతో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఇంట్లోనే ఉండిపోయారు.శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే హైదరాబాద్ నగర ప్రతిష్ఠ దెబ్బతింటుందని మాజీ మంత్రి తలసానిశ్రీనివాస్‌యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ నేతల ఇండ్ల వద్ద సెక్షన్ 144

బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులను ఖండిస్తూ హైదరాబాద్ బయలుదేరేందుకు ప్రయత్నించిన నేతలను పోలీసులు ఎక్కడికక్కడే అరెస్టు చేశారు. తెలంగాణవ్యాప్తంగా గురువారం అర్ధరాత్రి నుంచే ముందస్తు అరెస్టులు మొదలయ్యాయి. రాష్ట్రంలోని గ్రామస్థాయిలో సోషల్ మీడియాల్లో యాక్టివ్‌గా ఉండే కార్యకర్తల నుంచి మండల, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి నేతల వరకూ అరెస్టులు కొనసాగాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలను గృహ నిర్బంధం చేస్తూ.. వారి ఇండ్ల వద్ద 144 సెక్షన్ అమలు చేశారంటే పరిస్థితి ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ అనధికారిక నిర్బంధాలను నిరసిస్తూ.. కొందరు కార్యకర్తలు రోడ్ల పైకి వచ్చి నిరసనలు తెలిపారు. దీంతో వారిని సైతం పోలీసులు అరెస్టు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలను పథకం ప్రకారం అర్ధరాత్రిళ్లు అరెస్టు చేయడంపై ప్రజల్లో తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తమవుతుంది. అయితే కొందరి తమ పోలీసు వాహనాల్లో తిప్పుతూ.. ఎక్కడికి తీసుకెళ్తున్నారో కూడా చెప్పలేదు. దీంతో పోలీసులు తమను ఏం చేస్తారోననే ఆందోళన బీఆర్ఎస్ కార్యకర్తల్లో నెలకొన్నది.

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఇల్లు అష్టదిగ్బంధం

మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఇంటి వద్ద గురువారం అర్ధరాత్రి పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించి, అష్టదిగ్బంధం చేశారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఇంటి నుంచి వేలాది మంది కార్యకర్తలతో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంటికి వెళ్లి సత్కరిస్తామని పేర్కొన్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి గురువారం రాత్రే శంభీపూర్‌లోని ఎమ్మెల్సీ రాజు ఇంటికి చేరుకున్నాడు. పోలీసులను ఛేదించుకుని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నివాసానికి వెళ్లేందుకు యత్నించిన ఎమ్మెల్సీ శంభీర్‌పూర్ రాజు, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని పోలీసులు అడ్డుకుని హౌస్ అరెస్టు చేశారు. శంభీపూర్ రాజు నివాసానికి వచ్చిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలనూ అదుపులోకి తీసుకున్నారు. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎమ్మెల్సీ నివాసానికి చేరుకుని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుకు సంఘీభావం ప్రకటించారు. సాయంత్రం 6గంటల వరకు నేతలను గృహనిర్బంధంలో ఉంచిన పోలీసులు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని ఇంటికివెళ్లేందుకు అనుమతించడంతో ఆయనతోపాటు ఎమ్మెల్సీ రాజు వెళ్లిపోయారు.

ధర్నాలు.. నిరసనలు

ఎమ్మెల్యే హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి మదర్ థెరిస్సా సెంటర్లో ధర్నా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరుతో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే గాంధీ దిష్టి బొమ్మలను దహనం చేశారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు గోదావరిఖనిలోని గోదావరి బ్రిడ్జిపై నిరసనకు దిగారు. దీంతో అక్కడికి చేరుకున్న గోదావరిఖని పోలీసులు వారిని మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.

అడుగడుగునా నిర్బంధాలు

శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు, పార్టీ కండువాయే కాదు చివరికి గులాబీ రంగు కనిపిస్తే చాలు అరెస్ట్ చేసి లోపల వేస్తాం అన్నట్టు పోలీసులు వ్యవహరించారు. అడుగడుగునా నిర్బంధాలు, అరెస్టులతో తెలంగాణ ఉద్యమ రోజులను గుర్తు చేశారు.

సికింద్రాబాద్‌లోని తన నివాసం నుంచి బయలుదేరిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను అడ్డుకుంటున్న పోలీసులు

రాజధాని దారులన్నీ జల్లెడ

రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు వెళ్లే దారులను పోలీసులు జల్లెడ పట్టారు. బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లలో గట్టినిఘాను పెంచారు. బస్సుల్లో.. రైళ్లల్లో ప్రయాణీకులను 'ఎక్కడికి వెళుతున్నారు?' అని అడిగి అనుమానం వచ్చినవారిని అదుపులోకి తీసుకొని సాయంత్రం విడిచిపెట్టారు. మరోవైపు హైదరాబాద్ ఇమ్లీబన్, జేబీఎస్ సహా సికింద్రాబాద్, హైదరాబాద్ రైల్వేస్టేషన్లపై ప్రత్యేక నిఘాను మోహరించారు. హైదరాబాద్ నలువైపులా ఉన్న టోల్‌గేట్ల వద్ద పోలీసులు నిఘా పెట్టారు.

15 రోజుల పాటు ఫిజియోథెరపీ

హరీశ్‌రావుకు నొప్పి తీవ్రత పెరగటంతో పోలీసు వాహనాల నడుమ ఆయన శుక్రవారం గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానలో పరీక్షలు చేయించుకున్నారు. భుజానికి దెబ్బతగిలినందున 15 రోజులపాటు ఫిజియోథెరపీ చేయించుకోవాలని సూచించినట్టుగా హరీశ్‌రావు మీడియాకు తెలిపారు. 15 రోజుల తరువాత మరోసారి పరీక్షలు నిర్వహిస్తామని డాక్టర్లు చెప్పారని తెలిపారు. హరీశ్‌రావు వెంట ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

లోకం పోకడ



బయట తిరుగుతుంటే కుక్కలు కరుస్తున్నాయని గురుకులంలో చేర్పిస్తే పాము కరిచింది డాక్టర్!

ప్రశ్నించే గొంతుకపై దాడి!

బీఆర్ఎస్ లక్ష్యంగా విచక్షణారహిత దాడులు

రాష్ట్రమంతా రెచ్చిపోతున్న కాంగ్రెస్ శ్రేణులు

హైదరాబాద్, సెప్టెంబర్ 13 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను లేకుండా చేయాలని కంకణం కట్టుకున్నట్టు తెలుస్తున్నది. ప్రతిపక్ష నేతలపై వరుసగా జరుగుతున్న దాడులు రాష్ట్రంలో శాంతిభద్రతలు పడకేసిన పరిస్థితికి అద్దం పడుతున్నాయి.

కాంగ్రెస్ దాడులు ఇవీ..

సెప్టెంబర్ 3: ఖమ్మంలో వరదబాధితులకు అండగా నిలిచేందుకు మాజీమంత్రి హరీశ్‌రావు నేత